# తిరుప్పావై – 3

## తిరుప్పావై 3వ -పాశురము

ఓంగి యులకళన్ద ఉత్తమన్ పేర్ పాడి,

నాంగళ్ నమ్పావైక్కు చ్చాత్తి నీరాడినాల్,

తీంగిన్ఱి నాడెల్లామ్ తింగళ్ ముమ్మారి పెయ్దు

ఓంగు పెరుం శెన్నెలూడు కయలుగళ,

పూంగువళై ప్పోదిల్ ప్పొఱివణ్డు కణ్పడుప్ప

తేంగాదే పుక్కిరిన్దు శీర్తములై పత్తి

వాంగ, క్కుడమ్ నిఱైక్కుమ్ వళ్ళల్ పెరుమ్ పశుక్కళ్

నీంగాద శెల్వమ్ నిఱైన్దేలో రెమ్బావాయ్

## 3వ పాశురము -పద విభాగము

ఓంగి యులకళన్ద ఉత్తమన్ పేర్ పాడి,

నాంగళ్ నమ్పావైక్కు చ్చాత్తి నీరాడినాల్,

తీంగిన్ఱి నాడెల్లామ్ తింగళ్ ముమ్మారి పెయ్దు

ఓంగు పెరుం శెన్నెలూడు కయలుగళ,

పూంగువళై ప్పోదిల్ ప్పొఱివణ్డు కణ్పడుప్ప

తేంగాదే పుక్కిరిన్దు శీర్తములై పత్తి

వాంగ, క్కుడమ్ నిఱైక్కుమ్ వళ్ళల్ పెరుమ్ పశుక్కళ్
నీంగాద శెల్వమ్ నిఱైన్దేలో రెమ్బావాయ్

## 3వ పాశురము -ప్రతిపదార్థము

| | | |
|---|---|---|
| ఓంగి | = | పెరిగి |
| ఉలగు | = | లోకములను |
| అళన్ద | = | కొలిచిన |
| ఉత్తమన్ | = | పరోపకారముచే ఉత్తముడైన స్వామి యొక్క |
| పేర్ | = | నామమును |
| పాడి | = | గానం చేసి |
| నాంగళ్ | = | మనము |
| నం | = | మనయొక్క |
| పావైక్కు | = | వ్రతమును |
| శాత్తి | = | శ్రద్ధతో (ఒకసాకుగా) |
| నీరాడినాల్ | = | స్నానం చేస్తే |
| తీంగు | = | అరిష్టములు |
| ఇన్ఱి | = | తొలగిపోయి |
| నాడు | = | దేశము |
| ఎల్లాం | = | అంతా |
| తింగళ్ | = | నెలకు |

| | | |
|---|---|---|
| ముమ్మారి | = | మూడువర్షములు |
| పెయ్దు | = | కురిసి |
| ఓంగు | = | ఏపుగా పెరుగుచుండు |
| పెరుం | = | పెద్దవైన |
| శెన్నెల్ ఊడు | = | ఎర్రధాన్యపు కంకుల మధ్య |
| కయల్ | = | బలసిన చేపలు |
| ఉగళ | = | త్రుళ్ళుచుండగా |
| పూం | = | పూచిన |
| కువళై పోదిల్ | = | కలువపుష్పమందు |
| పొణ్రి+వణ్డు | = | గండు తుమ్మెద |
| కణ్ పడుప్ప | = | నిదురించగా |
| తేంగాదే | = | భయపడి వెనుదీయక |
| పుక్కు | = | పశువులశాలలోకి ప్రవేశించి |
| ఇరుందు | = | స్థిరాసనము వేసుకొని కూర్చొని |
| శీర్త | = | బలిష్ఠమైన |
| ములై | = | పొదుగును |
| పత్తి | = | పట్టుకొని |
| వాంగ | = | లాగగా |
| కుడం | = | కుండలను |
| నిఱైక్కుం | = | నింపునట్టి |
| వళ్ళల్ | = | ఉదారములైన |

| | | |
|---|---|---|
| పశుక్కళ్ | = | పశువుల సంపదయు, |
| నీంగాద | = | తరిగిపోని |
| శెల్వం | = | సంపదలు |
| నిఱైందు | = | పుష్కలంగా ఉండును |
| ఏల్+ఓర్+ఎం+పావాయ్ | = | ఇదియే మా గొప్ప వ్రతము |

## 3వ పాశురము -తాత్పర్యము

బలిచక్రవర్తి నుండి దానము పొందగలిగిన సంతోషముచే ఆకాశమందంతటను పెరిగిపోయి లోకాలను కొలచిన దివ్యచరణారవిందములు కల పురుషోత్తముని నామములను పాడి, మనమంతా ఈ తిరుప్పావై వ్రతమను పేర స్నానము లాచరించినచో దుర్భిక్షము కలుగక దేశమందంతటను నెలకు మూడు వర్షములు కురియును. పంటచేలన్నియు త్రివిక్రమునివలె పెరిగి సస్యముల మధ్యములలో బలిసిన చేపలు త్రుళ్ళిపడుచుండ, సుందర కలువలలోని తేనెలారగించిన తుమ్మెదలు మత్తుగ నిదురించుచుండ, తమ సమృద్ధిని చాటుకొనునవిగనగును. మరిక గోసమృద్ధి విషయమందురా, గోశాలలో ప్రవేశించి స్థిరముగా కూర్చొని బలిసిన పొదుగులనంటగనే కుండలనేకము నింపు ఔదార్యముగలవిగ గోవులు తయారగును. ఎంత అనుభవించినా తరగని ఐశ్వర్యము లభించును. కనుక ఈ వ్రతము నందరమూ ఆచరింతము